క్లుప్తంగా

మొగల్తూరు తహసీల్దార్‌గా భాస్కర్


బీఎస్‌ఆర్ భాస్కర్

మొగల్తూరు: మొగల్తూరు తహసీల్దార్‌గా బీఎస్‌ఆర్ భాస్కర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఆర్డీఓ కార్యాలయంలో కేఆర్‌ఆర్‌సీ తహసిల్దార్‌గా పనిచేస్తూ బదిలీపై మొగల్తూరు వచ్చారు. ఇప్పటివరకూ ఇక్కడ పని చేసిన జి.అనితా కుమారి మలికిపురం తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన భాస్కర్‌కు డిప్యూటీ తహసీల్దార్ నరేష్, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు.

15న భద్రావతి, భావనరుషి కల్యాణోత్సవం

నరసాపురం: పట్టణంలోని రుస్తుంబాధలో ఉన్న శ్రీ భద్రావతిసమేత భావనరుషి వార్ల కల్యాణ ఉత్సవం ఈ నెల 15వ తేదీ ఉదయం 7 గంటలకు నిర్వహిస్తున్నట్టు పద్మశాలీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఒగ్గు సత్యనారాయణ తెలిపారు. ఈ ఏడాది కల్యాణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మంగళవారం ఆలయం వద్ద నిర్వహించిన పద్మశాలీ సంఘం సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో ఉయ్యూరి సూరిబాబు పాల్గొన్నారు.

25న కాపు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల అందజేత

పాలకొల్లు సెంట్రల్: శ్రీకృష్ణ దేవరాయ కాపు సంఘం, కాపు వనసమారాధన కమిటీ ఆధ్వర్యంలో కాపు, తెలగ, బలిజ పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేయనున్నట్లు మంగళవారం కాపు సంఘం కన్వీనర్ వంగా నరసింహరావు తెలిపారు. కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ ప్రివిలేజ్‌డ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తులసి రామచంద్ర ప్రభు గుంటూరు వారి ఆధ్వర్యంలో ఈ స్కాలర్‌షిప్‌లు అందజేస్తామన్నారు. ఈ నెల 25న స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాలులో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇంటర్, పాలిటెక్నిక్ సెకండ్ ఇయర్, డిగ్రీ, బీటెక్, పీజీ, మెడిసిన్స్ చదువుతున్న విద్యార్థులు గత వార్షిక పరీక్షల్లో 75 శాతం పైబడి మార్కులు సాధించిన విద్యార్థులు ఈ స్కాలర్ షిప్‌లకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాల కోసం కొమ్ముల మురళీకృష్ణ 93969 55555, యర్రంశెట్టి వెంకటరత్నం 73963 37393, చవ్వాకుల నరేష్ 94943 37711 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

ఆడపిల్లలను చదివించాలి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం మంగ

పాలకొల్లు అర్బన్: ఆడ పిల్లలను చదివిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.మంగ అన్నారు. మండలంలోని శివదేవునిచిక్కాల అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఆడపిల్లలను చదివిద్దాం–ఆడపిల్లను ఎదగనిద్దాం కార్యక్రమంపై తల్లులు, కిషోరబాలికలు, గర్భిణులు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ కనకదుర్గ, అంగన్‌వాడీ టీచర్లు పి.విజయకుమారి, కె.సత్యశ్రీ, ఎన్.కుసుమరాణి పాల్గొన్నారు.

దుబాయ్‌లో మొగల్తూరు వాసి మృతి


గుబ్బల నర్సింహరావు

మొగల్తూరు: మొగల్తూరు పంచాయతీ కడలివారిపాలేనికి చెందిన గుబ్బల నర్సింహరావు దుబాయ్‌లో ఉద్యోగం చేస్తూ ఆయన పుట్టిన రోజునే మృతి చెందారు. ఇంజినీరింగ్ పూర్తి చేసిన నర్సింహరావు ఓ కంపెనీలో ఇంజినీర్‌గా పని చేస్తున్నారు. ఫిబ్రవరి 4న ఆయన పుట్టినరోజు నేపథ్యంలో అదే రోజున గుండె పోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహన్ని దుబాయ్‌లో ఆయన పనిచేసే కంపెనీ యాజమాన్యం హైదరాబాద్ వరకూ పంపగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మంగళవారం హైదరాబాద్‌నుంచి కడలివారిపాలెంలోని ఆయన స్వగృహానికి తీసుకువచ్చారు. నర్సింహరావు మృతితో కడలి వారిపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

గురుకుల ప్రవేశ పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

తాడేపల్లిగూడెం రూరల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించచున్న 5వ తరగతి ఇంగ్లీషు మీడియం ప్రవేశ పరీక్షలు 2024–2025 విద్యా సంవత్సరానికి గాను బాలురు కోసం తాడేపల్లిగూడెం రూరల్ మండలం పెదతాడేపల్లి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం పాఠశాలలో నిర్వహిస్తున్నందున విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బి.రాజారావు కోరారు. ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవడానికి చివరి తేదీ 23.02.2024గా చెప్పారు. ఆన్‌లైన్‌లో హెచ్‌టీటీపీఎస్://ఏపీబీఆర్‌ఏసెట్.ఏపీసీఎఫ్‌ఎస్‌ఎస్.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వయస్సు 1.9.2023 నుంచి 31.08.2015 మధ్య జన్మించి ఉండాలని, ఇతర వివరాలను ఆన్‌లైన్‌లో నోటిఫికేషన్ చూడాలని కోరారు.

సీఎం జగన్ కోసం రెండుసార్లు బటన్ నొక్కండి

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: పేదల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 124 సార్లు బటన్ నొక్కారని, సీఎం జగన్ వల్ల మంచి జరిగిందని భావిస్తే ఆయన కోసం రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండుసార్లు బటన్ నొక్కాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. తూర్పుపాలెంలో నిర్వహిస్తున్న వైఎస్సార్ ఆసరా–మనసారాలో భాగంగా 8వ రోజు మంగళవారం 10 వేల మంది మహిళలకు ఆత్మీయ విందు నివ్వడంతో పాటు, చీరలను పంపిణీ చేశారు. డ్వాక్రా మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మాటలకు లొంగితే సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాకుండా, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పింఛన్ల కోసం పడిగాపులు పడే విధంగా వలంటీరు వ్యవస్థను రద్దు చేస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో చంద్రబాబు, నియోజకవర్గంలో మాజీ మంత్రి పితాని వలంటీర్లపై విషం గక్కుతున్నారన్నారు. వలంటీర్లపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వారి స్థానంలో జన్మభూమి కమిటీలను ప్రవేశ పెట్టి తిరిగి అవినీతి పాలనకు తెరలేపడానికి సన్నాహాలు చేస్తారన్నారు. ప్రజలు వీరి మాటలకు మోసపోవద్దన్నారు.


పెనుగొండ: తూర్పుపాలెంలో డ్వాక్రా మహిళలను సత్కరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు, షర్మిలా రెడ్డి


తూర్పుపాలెంలో వైఎస్సార్ ఆసరా–మనసారాలో ఆత్మీయ విందును పర్యవేక్షిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు పేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు కర్రి గౌరి సుభాషిణి, పోదూరి గోవర్ధనలు, ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, పెనుగొండ మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టరు మామిడిశెట్టి కృష్ణవేణి, ఏపీ ఉమెన్ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు బొక్కా అరుణ, సర్పంచ్‌లు కోట సరోజనీ, దిరిశాల విజయలక్ష్మి, మట్టా కుమారి, చుట్టుగుళ్ల పూర్ణిమ, గణేషుల శేషవేణి గొట్టుముక్కల సోనీయా రాణి, గుబ్బల ఉషారాణి, గుడాల శిరీష, ఇళ్ల చంద్రిక, మామిడిశెట్టి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ నా తల్లిని బతికించింది



సీఎం జగన్ అమలు చేసిన ఆరోగ్యశ్రీ పథకంనా తల్లిని బతికించింది. సుమారు రూ.4 లక్షలతో గుండె శస్త్ర చికిత్స చేయించుకున్నాం. అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాల ద్వారా లబ్ధి పొందాం. గతంలో ఏ ప్రభుత్వం అమలు ఇన్ని పథకాలను అమలు చేయలేదు.

– పి.శాంతి, 16 వార్డు

సాగుకు అండగా నిలిచారు



సంక్షేమ పథకాలు అమలుతో వ్యవసాయం చేయడానికి అండగా నిలిచారు. అలాగే రుణమాఫీ సంవత్సరానికి రూ.8,200, వైఎస్సార్ చేయూత ఏడాదికి రూ.18 వేలు, రైతు భరోసా అందించారు. వ్యవసాయ పెట్టుబడులతో పాటు, ఇంటి అవసరాలకు ఉపయోగించుకున్నాం.

– కడలి ధనలక్ష్మి, శేషమ్మ చెరువు

అమ్మఒడి ఎంతో ఉపయోగం



పిల్లల చదువుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన అమ్మఒడి పిల్లల చదువుకు ఎంతగానో ఉపయోగపడింది. చదువుకు ఇబ్బందులు లేకుండా పోయాయి. నాలుగేళ్లుగా ప్రతీ ఏటా సహాయం అందింది. దీంతో పాటు వైఎస్సార్ ఆసరా కింద రూ.34 వేలు రుణమాఫీ చేశారు.

– తాడి సరోజనీ, వల్లూరు

మహిళాపక్షపాతి సీఎం జగన్


ఆసరా సంబరాల్లో మహిళలకు భోజనాలు వడ్డిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)–మంగతాయారు దంపతులు

పాలకొల్లు అర్బన్: సంక్షేమ పథకాలను అందిస్తూ మహిళా పక్షపాతిగా సీఎం జగన్ చరిత్రలో నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు వైఎస్సార్‌సీపీ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఆసరా సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని 9వ వార్డు నుంచి 16వ వార్డుకు చెందిన డ్వాక్రా మహిళలు పాల్గొన్న ఈ ఆసరా సంబరాల్లో గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)– మంగతాయారు దంపతులు మహిళలకు అభివాదం చేసి, భోజనాలు స్వయంగా వడ్డించి పాలకొల్లులో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. ప్రజలకు ఏదైతే చెబుతానో అది చేస్తానని, నన్ను ఆశీర్వదిస్తే అక్క చెల్లెమ్మలకు రుణపడి ఉంటా అని గుడాల గోపి చెప్పారు. పట్టణ ప్రజలకు మంచినీరు, డ్రెయినేజీ, రోడ్లు, పారిశుధ్యం తదితర సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దమ్మయ్యపర్తి, బెజవాడ కోడు డ్రెయిన్‌లను ప్రక్షాళన చేసి డ్రెయినేజీ సమస్యను పరిష్కరిస్తానన్నారు. అలాగే 30 ఏళ్ల నుంచి పట్టణ ప్రజలకు ఇబ్బందిగా డంపింగ్‌యార్డు సమస్యను పరిష్కరించానని, త్వరలో ఆ ప్రాంతంలో అందమైన పార్కు రూపుదిద్దుకోనుందని మహిళలకు వెల్లడించారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ చెల్లెం ఆనందప్రకాష్, జడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, చింతలపూడి, దెందులూరు నియోజకవర్గాల పార్టీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ వనుం సత్యకళ్యాణి, మద్దా చంద్రకళ, కర్రా జయసరిత, ఖండవల్లి వాసు, నంబూరి పవన్ కుమార్, కావలి శ్రీనివాసరావు, జోగి వెంకటేశ్వరరావు, కోట రత్నంరాజు, గుణ్ణం సురేష్, చినిమిల్లి గణపతిరావు, చెన్ను విజయ్, చదలవాడ సాల్మన్, గాది అంజనేయులు, గుండుబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేడంగిపాలెం సొసైటీ చైర్మన్‌గా గణపతిరాజు

పోడూరు: వేడంగిపాలెం సొసైటీ నూతన త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకుడు కలిదిండి గణపతిరాజు బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా ఆకుమర్తి సుగుణరావు, గుడాల సత్యనారాయణ నియామకమయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ గణపతిరాజు మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు అందించే సేవలను విస్తృతం చేస్తామనీ, సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సొసైటీ చైర్మన్‌గా తనను నియమించడం పట్ల వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇంఛార్జి గుడాల గోపికి, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన చైర్మన్ గణపతిరాజుకు, సభ్యులు సుగుణరావు, సత్యనారాయణలకు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, మండల కన్వీనర్ పితాని చిన్నా, జేసీఎస్ కన్వీనర్ బళ్ల రాజశేఖర్, వైస్‌ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ, ఎంపీటీసీ ఇళ్ల నాగార్జున, సొసైటీ మాజీ చైర్మన్ కొట్టు రాము, దేవస్థానం చైర్మన్ కొట్టు నాని, పెందుర్తి చరణ్, పేద్ర భక్తాంజనేయులు, జయరామ్ తదితరులు అభినందనలు తెలిపారు.


వేడంగిపాలెంలో సొసైటీ చైర్మన్ కలిదిండి గణపతిరాజును అభినందిస్తున్న నాయకులు

టిడ్కో గృహాల వద్ద షాపుల ఆక్రమణలు తొలగించాలి

పాలకొల్లు సెంట్రల్: టిడ్కో గృహాల సముదాయంలో కొందరు బడ్డీ కొట్లు ఏర్పాటు చేసుకుంటున్నారని వాటిలో కొన్ని మాకు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయని వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని టిడ్కో గృహాల్లో నివాసం ఉంటున్న మహిళలు మునిసిపల్ కమిషనర్ బిఆర్‌ఎస్ శేషాద్రి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఏ–52, ఏ–51 బ్లాక్‌లకు మధ్యలో ఉన్న స్థలంలో ఒక వ్యక్తి కిరాణా కొట్టు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. దాని వల్ల తాము శుభ్రం చేసుకోవడానికి వీలుగా ఉండడం లేదని దానితో అక్కడకు పాములు, విష పురుగులు వస్తున్నాయని తెలిపారు. అంతే కాకుండా డ్రెయినేజీల్లో చెత్త, మురుగునీరు పేరుకుపోతుందని వాపోయారు. వ్యాపారాన్ని తొలగించాలని కోరడం లేదని, కానీ కొద్దిగా పక్కకు జరుపుకోమన్నా సరే ఆ వ్యాపారస్తులు వినడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను విన్న కమిషనర్ శేషాద్రి బుధవారం మునిసిపల్ అధికారులు వచ్చి సమస్యను పరిష్కరిస్తారని హామి ఇచ్చారు.


టిడ్కో గృహాల సమస్యలు వింటున్న కమిషనర్ శేషాద్రి

పేద విద్యార్థులకు అండగా సీఎం జగన్

పెనుగొండ: కార్పొరేటులో విద్యనభ్యసించే ఉన్నత వర్గాల విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే పేద విద్యార్థులకు అండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని పెనుగొండ జెడ్పీటీసీ సభ్యురాలు పోదూరి గోవర్ధన అన్నారు. మంగళవారం పెనుగొండలోని ఎస్వీకేపీ అండ్ ఎస్‌కేవీఆర్ బాలికోన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న బైజూస్ కంటెంట్ ట్యాబ్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నూలి భాను, ఎస్సీసెల్ పలివెల శ్రీను, కో ఆప్షన్ సభ్యురాలు షేక్ రిజ్వానా, పార్టీ నాయకులు వెలగల శ్రీనివాస రెడ్డి, కే శ్రీను, ఎంఈఓలు డి.శుభాకరరావు, పి.రామకృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు ఐ.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.


పెనుగొండ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

వైద్య సేవలను వినియోగించుకోవాలి

పాలకొల్లు అర్బన్: పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి భానునాయక్ చెప్పారు. పాలకొల్లు మండలం చింతపర్రు మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. బీపీ, సుగర్, ఇతర వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేయించుకుని మందులు సక్రమంగా వాడాలని ఆయన సూచించారు. ఆరోగ్యశ్రీకి సంబంధించిన వివరాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అలాగే రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, తెమడ పడటం, ఆకలి మందగించడం తదితర లక్షణాలుంటే క్షయ వ్యాధిగా గుర్తించి తేమడ పరీక్ష చేయించుకుని మందులు వాడాలన్నారు. జిల్లా ఉప వైద్యాధికారి డా.వరప్రసాద్ శిబిరాన్ని సందర్శించి అన్ని విభాగాలను పరిశీలించి సూచనలు చేశారు. ఈ నెల 9న నిర్వహించే నులిపురుగు నివారణ కార్యక్రమంలో భాగంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. మెడికల్ ఆఫీసర్లు అడ్డాల ప్రతాప్‌కుమార్, సంతోష్‌కుమార్, సుష్మ శిబిరంలో పాల్గొని రోగులకు వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు, ఉపసర్పంచ్ పెన్మెత్స వెంకట కృష్ణంరాజు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు పాల్గొన్నారు.


పాలకొల్లు అర్బన్: చింతపర్రులో నులిపురుగు నివారణ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు


మొగల్తూరు: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో చిన్నారిని పరీక్షిస్తున్న డాక్టర్ దినేష్

శేరేపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష

మొగల్తూరు: గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వి.బాబ్జి రాజు సూచించారు. మంగళవారం మండలంలోని కొత్తపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో డాక్టర్ ఒ.దినేష్, జనరల్ వైద్యులు) డాక్టర్ ఫణీంద్ర(ఆర్థోపెడిక్ సర్జన్), డాక్టర్ టి.వాసు(కంటి వైద్య నిపుణులు) రోగులను పరిక్షించారు. ఈ శిబిరానికి సుమారు 347మంది రోగులు హాజరు కాగా వారికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వీరిలో 64మంది రోగులకు కళ్లజోళ్లు అవసరమని, ముగ్గురికి ఆపరేషన్‌లు అవసరమని గుర్తించినట్లు డాక్టర్ దినేష్ తెలిపారు.

నేడు జగనన్న సురక్ష హెల్త్ క్యాంపు

నరసాపురం: పట్టణంలోని 14,15 వార్డులకు సంబంధించి బుధవారం వలవలవారివీధి సచివాలయంలో జగనన్న సురక్ష ఫేజ్–2 హెల్త్‌క్యాంపు ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు చెప్పారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆయా వార్డులకు సంబంధించిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

16 నుంచి రథసప్తమి వేడుకలు

నరసాపురం: పట్టణంలోని గోదావరిగట్టు లలింతాంబ ఘాట్ వద్ద ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఈ నెల 16 నుంచి 18 వరకూ రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 16న ఉదయం 10 గంటలకు కల్యాణ ఉత్సవం ఉంటుందని పేర్కొన్నారు. 18న అన్నసమారాధన ఉంటుందని వివరించారు.

ఎంపీపీ సుమంగళి సాగర్‌కి నాయకుల పరామర్శ

పోడూరు: స్థానిక ఎంపీపీ సబ్బితి సుమంగళిసాగర్‌ను నాయకులు మంగళవారం పరామర్శించారు. ఎంపీపీ భర్త విద్యాసాగర్ రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా మృతి చెందడం ఎంతో బాధాకరమనీ, ప్రభుత్వం, వైఎస్సార్ సీపీ కుటుంబానికి అండగా నిలబడతాయని ఎంపీపీ సుమంగళికి ధైర్యం చెప్పారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, మండల కన్వీనర్ పితాని చిన్నా, జేసీఎస్ కన్వీనర్ బళ్ల రాజశేఖర్ తదితరులు ఎంపీపీ భర్త విద్యాసాగర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఉండి: ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఆర్ విక్టర్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని పోలింగ్ బూత్‌ల పరిశీలన, మార్పులు, చేర్పుల్లో భాగంగా మంగళవారం మండలంలోని చిలుకూరు మెయిన్ స్కూల్‌లోని 36,37 నంబర్ పోలింగ్‌బూత్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్‌లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. సర్పంచ్ ముదునూరి వెంకటసోమరాజు, డిప్యూటీ తహసీల్దార్ ఎస్వీఎస్ నాయుడు పాల్గొన్నారు.

ఐదు మద్యం సీసాల స్వాధీనం

భీమవరం: పట్టణంలోని వన్‌టౌన్ పరిధిలోని నాచువారి సెంటర్లోని ఒక దుకాణం వద్ద 5 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు మంగళవారం నాచువారి సెంటర్‌లోని ఓ షాపు దాడి చేయగా మదం సీసాలు ఉండడంతో షాపు నిర్వాహకుడు ఆర్.శ్రీనివాసరావు కేసు నమోదు చేశామని ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు.

PUBLIC NOTICE

Sri BHUSARAPU JAYA PRAKASH, ... Narsapuram, Narsapuram Mandal, West Godavari District ... my client M/s. SHRIRAM FINANCE LTD., ... RAZOLE ... Sri BHUSARAPU JAYA PRAKASH, ... objections or attachments over the property ... SCHEDULE: West Godavari District, Narsapuram ... Panchayat Road. Together with all fruit bearing trees thereon.

M. RAVI RAM, ...

క్రీడలతో మానవీయ సంబంధాల మెరుగు

యలమంచిలి: క్రీడలతో వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తుల మధ్య మానవీయ సంబంధాలు బలపడతాయని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. కొంతేరు యువసేన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మంగళవారం ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలంటే వారు చేసే పని, ఉద్యోగం తోపాటు ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మొదటి విజేతకు గోపి సహకారంతో రూ.25 వేలు, రెండవ విజేతకు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు సహకారంతో రూ.15 వేలు, మూడవ విజేతకు స్థానిక సొసైటీ త్రిసభ్య కమిటి చైర్మన్ జక్కంశెట్టి సుభాష్ చంద్ర బోస్ సహకారంతో రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వైఎస్సార్ సీపీ యూత్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి పెచ్చెట్టి కృష్ణాజీ, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటి అధ్యక్షురాలు జక్కంశెట్టి భాగ్యలక్ష్మి, యలమంచిలి మండల యూత్ అధ్యక్షులు లంక చిరంజీవి, పార్టీ నాయకులు నిమ్మకాయల రామకృష్ణ, పోలుకొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


యలమంచిలి: కొంతేరు క్రికెట్ టోర్నమెంట్ విజేతలతో వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)


పాలకొల్లు అర్బన్: పెన్మెత్స సుభాష్‌చంద్ర త్రినాథరాజు (బోసురాజు)ను అభినందిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి

సొసైటీని లాభాల్లో నడిపించాలి

పాలకొల్లు అర్బన్: రైతులకు నాణ్యమైన సేవలందించి సొసైటీని లాభాల్లో నడిపించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. వాలమర్రు వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ అధ్యక్షుడుగా నియమితులైన పెన్మెత్స సుభాష్‌చంద్ర త్రినాథరాజు (బోసురాజు), డైరెక్టర్లుగా దిగమర్తి పెద్దిరాజు, శలా కోటయ్యలు మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుడాల గోపి పాల్గొని నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించారు. రైతులకు సేవలందించే సహకార పరపతి సంఘాల్లో రాజకీయ ప్రమేయం లేకుండా నామినేటెడ్ పద్ధతిలో సభ్యులను నియమించడం అభినందనీయమన్నారు. సీఎం జగన్ పాలనా సంసంస్కరణలకు ఆశయాల మేరకు సొసైటీలు రైతులకు సేవలను అందించాలన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, గ్రామ సర్పంచ్ గంటా సత్యనారాయణ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ గంటా గణపతిరావు, సొసైటీ మాజీ చైర్మన్ వేండ్ర సింహాచలం, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.